పెద్దమ్మతల్లి ఉత్సవాలకు ఆహ్వానం

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్నముదిరాజ్ సంఘం సభ్యులు

సిద్దిపేట, ఫిబ్రవరి 17: సిద్దిపేట రూరల్ మండలం పెద్దలింగారెడ్డిపల్లిలో వచ్చే నెల 2 నుంచి జరుగనున్న పెద్దమ్మతల్లి ఉత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే హరీశ్ రావును సోమవారం ఆ గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.

శివాజీ విగ్రహావిష్కరణకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం

ఎమ్మెల్యే పల్లాకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాల, ఫిబ్రవరి 17 : మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరులో ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించే కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పాల బాలరాజు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ ఆశయాలు నేటి యువతకు ఆదర్శమన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శనిగరం లక్ష్మణ్, గోనే పల్లి మహేశ్, పొడల హరికృష్ణ, యూత్ నాయకుడు బీర గణేశ్ పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

చేర్యాలలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

చేర్యాల, ఫిబ్రవరి 17 : కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను పట్టణంలో సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా క్రీడా కారులకు స్వీట్లు పంపిణీ చేశారు. మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపరాణీశ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పుల్లంపల్లి కరుణాకర్, పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పురుమ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, మాజీ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీశ్,తాడెం రంజితాకృష్ణమూర్తి, పచ్చిమడ్ల మానస, పచ్చిమడ్ల సిద్ధిరాములు, బూరగోని తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు అన్నదానం

దివ్యాంగులకు అన్నదానం చేస్తున్న అరుణాబాల్‌నర్సయ్య దంపతులు

చేర్యాల, ఫిబ్రవరి 17 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముస్త్యాల బాల్‌నర్సయ్య, మాజీ సర్పంచ్ ముస్త్యాల అరుణ ఆధ్వర్యంలో పట్టణంలోని మనోచేతన మానసిక దివ్యాంగుల క్షేత్రంలో 100 మంది దివ్యాంగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, పట్టణ యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి, నాయకులు యాదగిరి, గర్నెపల్లి చంద్రం పాల్గొన్నారు.

రష్మితారెడ్డికి అభినందనలు

రష్మితారెడ్డిని అభినందిస్తున్న సీపీ అనురాధ

సిద్దిపేట, ఫిబ్రవరి 17: తెలంగాణ అంతర్ జిల్లా జూనియర్ చాంపియన్ షిప్-2025 పోటీల్లో బంగారు పతకం సాధించిన రష్మితా రెడ్డిని సోమవారం సీపీ అనురాధ అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సిద్దిపేటకు చెందిన రష్మితారెడ్డి ఇంటర్ డిస్ట్రిక్ చాంపియన్ షిప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలువడంపై హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ సుమన్‌కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కార్తీక్, ఆర్ఎస్ఐ బాలకృష్ణ, రాష్ట్ర పోలీస్ సంఘ ఉపాధ్యక్షుడు రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

టెన్త్ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలి

జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎంఈవో,ఉపాధ్యాయులు

జగదేవపూర్ ఫిబ్రవరి17: టెన్త్ పరీక్షలపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. సోమవారం మండలంలోని తీగుల్‌మునిగడప, జగదేవపూర్ పాఠశాలలను మండల విద్యాధికారి మాధవరెడ్డితో కలిసి ఆయన సందర్శించారు. మునిగడప, జగదేవపూర్‌లో కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం తీగుల్ పాఠశాలలో టెన్త్ విద్యార్థులతో ముచ్చటించారు. అంతకు ముందు ఎస్‌జీఎఫ్ క్రీడల్లో రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను శాలువాతో సన్మానించి షీల్డ్‌లు అందించారు. విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. ఎంఆర్సీని సందర్శించిన ఆయన 2008 డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన వారికి ఆర్డర్స్ అందించారు. కాంప్లెక్స్ హెచ్ఎం సైదులు, కనకయ్య, తీగుల్ హెచ్ఎం అనసూయ, ఉపాధ్యాయులు ఎంఆర్సీ సిబ్బంది గోవర్ధన్, నర్సింహులు, అరుంధతి పాల్గొన్నారు.

పాఠశాల ఆకస్మికంగా తనిఖీ

మర్కూక్, ఫిబ్రవరి 17: మండలంలోని ఎర్రవల్లి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అడిగితెలుసుకున్నారు. విద్యార్థుల ప్రతిభ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, ఓంకార్ పాల్గొన్నారు.

ముగిసిన టీపీఎల్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 17 : కొండపాక మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న టీపీఎల్ (తిమ్మారెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్) జిల్లా స్థాయి టోర్నమెంట్ ముగిసింది. సోమవారం తిమ్మారెడ్డిపల్లి- అంకిరెడ్డిపల్లి జట్ల మధ్య జరిగిన హోరాహోరీ ఫైనల్ మ్యాచ్‌లో తిమ్మారెడ్డిపల్లి విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ హాజరై గోవర్ధన్‌రెడ్డితో కలిసి విన్నర్, రన్నర్‌కు బహుమతులు అందజేశారు. సింగోజి భగవాన్, యూత్ అధ్యక్షుడు భాస్కర్, బాలకృష్ణ చారి, రాము, బ్రహ్మం, నాగరాజు కనకసేన, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆలయ ద్వారం ప్రారంభం

రాయపోల్, ఫిబ్రవరి 17 : దౌల్తాబాద్ మండలంలోని మాచిన్‌పల్లిలో మల్లికార్జున దేవాలయానికి అడప స్వామి,అడప రమేశ్ రూ.పది లక్షలతో మలన్న ఆలయ ద్వారాన్ని నిర్మించారు.సోమవారం మల్లికార్జునస్వామి జాతర ఉత్సవాలతో పాటు కేసీఆర్ పుట్టిన రోజు సందర్భంగా బీఆర్ఎస్ దుబ్బాక నియోజకవర్గ సమన్వయకర్త, సీనియర్ నాయకుడు రణం శ్రీనివాస్‌గౌడ్ మల్లన్న ఆలయ ద్వారాన్ని ప్రారంభించారు.మాచిన్‌పల్లిలో అడప రమేశ్,యాదగిరి రణం శ్రీనివాస్‌గౌడ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామనాయకులు భూషణం, మామిండ్ల నాగరాజు,నర్సింహులు, రామచందర్ గౌడ్,లక్ష్మయ్య, పార్టీ నాయకులు,కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కలెక్టర్ మనుచౌదరి

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట, ఫిబ్రవరి 17: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కలెక్టర్ మనుచౌదరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్‌హాల్‌లో ఈజీఎస్‌లో చేపట్టిన నిర్మాణ పనులు, వాటి ప్రగతిపై మండలాలవారీగా జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ తో కలిసి సమీక్షించారు. డీఆర్డీవో జయదేవ్‌ఆర్యా, పంచాయతీరాజ్ ఈఈలు శ్రీనివాస్‌రెడ్డి ,చిరంజీవి పాల్గొన్నారు.

బయోమెట్రిక్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట సమీకృత కలెక్టరేట్‌లో విధులు నిర్వహిస్తున్న అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఆధార్ వివరాల నమోదు కోసం బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తీసుకొస్తున్నామని కలెక్టర్ తెలిపారు. బయోమెట్రిక్ యంత్రాల ఫిట్టింగ్ పనులను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. కలెక్టర్ మనుచౌదరి నేతృత్వంలో కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా అటవీశాఖ అధికారి ఎస్‌జోజీ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అఖిలేష్‌రెడ్డి, ల్యాండ్ సర్వే ఏడీ వినయ్ కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధం కావాలి

పట్టుభద్రుడు, ఉపాధ్యాయ శాసనమండలి సభ్యుల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు సిద్ధం కావాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. ఈనెల 27న జరుగనున్న రెండు ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ నిర్వహణపై ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు కలెక్టరేట్‌లో శిక్షణ నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మాస్టర్ ట్రైనర్స్ పీవోలు, ఓపీవోలు పాల్గొన్నారు.

తొగుట: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, నాయకులు



బెజ్జంకి: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్‌టౌన్: దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నంగునూరు: కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు

చేర్యాలలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

చేర్యాలలో పండ్లు,బ్రెడ్ పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మద్దూరులో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్‌కుమార్



ధూళిమిట్టలో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు యాదగిరి



కొమురవెల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట: కేసీఆర్ బర్త్‌డే సందర్భంగా వేంకటేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, అధ్యక్షుడు సంపత్‌రెడ్డి

శతమానం భవతి

- జిల్లా వ్యాప్తంగా గులాబీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు
- ప్రజా నాయకుడికి సబ్బండ వర్గాల ఆశీర్వాదం
- దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ

జిల్లావ్యాప్తంగా గులాబీ అధినేత కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేకులు కట్ చేశారు. రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. అన్నదానం చేశారు. ప్రజాప్రతినిధులు దవాఖానల్లో రోగులకు పండ్లు పంపిణీ చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.పలువురు ప్రజాప్రతినిధులు కేసీఆర్‌ను కలిసి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు చెప్పారు.

– సిద్దిపేట జిల్లా నెట్‌వర్క్, నమస్తే తెలంగాణ ఫిబ్రవరి 17

సిద్దిపేట ప్రభుత్వ దవాఖాన వద్ద కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిన్నకోడూరు: కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మాజీ ఎంపీపీ మాణిక్యరెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్

సిద్దిపేటటౌన్: విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లు అందజేస్తున్న మున్సిపల్‌మాజీ చైర్మన్ రాజనర్సు

కోహెడ: చెంచల్‌చెర్వుపల్లిలో మొక్కలు నాటుతున్న బీఆర్ఎస్ నాయకులు

కొండపాక(కుకునూరుపల్లి): దుద్దెడ శంభుదేవాలయంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అక్కన్నపేట: పంతుల్‌తండాలో చిన్నారులకు స్వీట్లు, పండ్లు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

దుబ్బాకలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వర్గల్: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మిరుదొడ్డి: దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి: అక్బర్‌పేట-భూంపల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ములుగు: కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపోల్: దౌల్తాబాద్‌లో కేక్ కట్‌చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



రాయపోల్: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

జగదేవపూర్ : ఎల్లమ్మ దేవాలయం వద్ద కేక్ కట్‌చేస్తున్న నాయకులు



సిద్దిపేట కమాన్: ఈర్షద్ హుస్సేన్‌కు వీల్ చైర్ అందజేస్తున్న బీఆర్ఎస్ నేతలు

పెద్దమ్మతల్లిదయతో అంతా మంచి జరగాలి

పెద్దమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

నారాయణరావుపేట, ఫిబ్రవరి 17 : మండలంలోని శేఖర్‌రావుపేటలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమ్మతల్లిదయతో అంతామంచి జరగాలన్నారు. పెద్ద ఎత్తున బోనాలతో స్వాగతం పలికిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

పలువురికి హరీశ్‌రావు పరామర్శ

మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు యాదమ్మ అత్తమ్మ ఇటీవల అనారోగ్యం మృతి చెందారు. గుర్రాలగొంది గ్రామానికి మాజీ ఎంపీటీసీ సత్తయ్య తల్లి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు బాధిత కుటుంబాలను పరామర్శించారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), పిబ్రవరి 17 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లికి చెందిన బాలమణి ఇటీవల మృతి చెందింది. గ్రామానికి చెందిన 50 మంది యువకులు సోమవారం ఆ పేద కుటుంబానికి బియ్యంతో పాటు రూ.30 వేల ఆర్థిక సాయం అందజేశారు. ప్రభాకర్, కృష్ణహరి, రాజు, పరశురాములు, కిషన్, గణేశ్, రామస్వామి, గోవర్ధన్, స్వామి పాల్గొన్నారు.

నిరుపేదలకు ఆర్థిక సాయం

మర్కూక్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు రూ.పది వేలచొప్పున ఆర్థిక సాయం అందజేశారు. మాజీ ఎంపీపీ పాండుగౌడ్, మాజీ జడ్పీటీసీ మంగమ్మరామచంద్రం, బాల్‌రెడ్డి, భాస్కర్, రాజిరెడ్డి, బాల్‌రాజు, సంతోష్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, బాపురెడ్డి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కమనీయం రామలింగేశ్వరాస్వామి కల్యాణం

అమ్మవార్ల మాంగళ్యాన్ని భక్తులకు చూపుతున్న అర్చకుడు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి17: బెక్కల్ రామలింగేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ సహిత రామలింగేశ్వరస్వామి కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం 6గంటలకు స్వామివారికి గంగస్నానం చేయించారు. ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవానికి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సిద్ధాపురం శివప్ప వైదిక నిర్వహణలో అర్చకులు మఠం శివకుమార్, సిద్దాపురం భద్రప్ప శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ చైర్మన్ మల్లేశం దంపతులు వధూవరుల తరుపున కల్యాణాన్ని జరిపించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సత్రంలో పాతరాములు ఆధ్వర్యంలో మహా అన్నదానం చేశారు. మాజీ ఎమ్మెల్సీ నాగపురి రాజలింగం, చేర్యాల ఏఎంసీ మార్కెట్ వైస్ చైర్మన్ కామిడి జీవన్‌రెడ్డి, ఆలయ డైరెక్టర్లు ఇమ్మడి శోభాపురుషోత్తంరెడ్డి, బ్రహ్మచారి, సాంబయ్య, మల్లేశం, సరిరాం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిలు, బెక్కల్ ఆలయ మాజీ చైర్మన్ రాములు, కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ వజ్రోజు శంకరాచారి పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలపై విచారణ

హుస్నాబాద్, ఫిబ్రవరి 17: పత్తి కొనుగోళ్లలో గోల్‌మాల్ జరిగిందంటూ ఈనెల 8వతేదీన నమస్తేతెలంగాణలో వచ్చిన కథనంపై జిల్లా అధికారులు స్పందించారు. సోమవారం జిల్లా వ్యవసాయాధికారి రాధిక, జిల్లామార్కెటింగ్ అధికారి నాగరాజు స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో విచారణ జరిపారు. హుస్నాబాద్ మండల వ్యవసాయాధికారి ఏఈవోల సంతకాలు ఫోర్జరీ చేసి దళారులు పత్తికొనుగోళ్లు చేసేందుకు సహకరించారనే కథనంపై వారు విచారణ జరిపారు. మార్కెట్‌కార్యాలయంలో పలు పత్రాలను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలవ్యవసాయాధికారిపై వచ్చిన ఫిర్యాదుపై విచారణ జరుపుతున్నామని, పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని వారు విలేకరులకు తెలిపారు.

'మల్లన్న' క్షేత్రంలో నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు

చేర్యాల, ఫిబ్రవరి 17 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో కీలకమైన మహా శివరాత్రి సందర్భంగా ఆలయ ఆవరణతో పాటు తోటబావి, పెద్దపట్నం నిర్వహించే ప్రదేశాల్లో సోమవారం ఎస్సై రాజు ఆధ్వర్యంలో నార్కోటిక్స్ డాగ్స్‌తో తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాల నివారణతో పాటు టెంపుల్ ఆవరణలోని కిరాణాషాపులు, పాన్‌షాపులు, హోటల్స్ ఇతర అనుమానాస్పద ప్రదేశాల్లో తనిఖీ చేపట్టినట్లు తెలిపారు.

నిధులు లేక ఇబ్బందులు

జగదేవపూర్, ఫిబ్రవరి17: పంచాయతీల్లో నిధులు లేక నిర్వహణకు ఇబ్బందులు పడుతున్నామని మండల పంచాయతీ కార్యదర్శులు సోమవారం మండల అభివృద్ధి అధికారి యాదగిరి, ఎంపీవో ఖాజామొహినొద్దీన్‌కు వినతిపత్రాలు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.